విస్తారా విమానంలో సాంకేతికలోపం

- 20 నిమిషాలు గాల్లోనే చక్కర్లు కొట్టిన పైలట్
- మరో విమానంలో ప్రయాణికుల తరలింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ) : శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం సాయంత్రం టేకాఫ్ అయిన UK-880 విస్తారా విమానంలో టెక్నికల్ సమస్య తలెత్తింది. దీంతో పైలట్ 20 నిమిషాలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టాడు. సాంకేతికలోపంతో అప్రమత్తమైన పైలట్ తిరిగి శంషాబాద్‌లోనే విమానాన్ని ల్యాండ్ చేశాడు. ఫ్లైట్‌లో 180 మంది ప్రయాణికులు ఉన్నారని, మెయింటనెన్స్ కారణంగానే అత్యవసర ల్యాండ్ అయినట్టు విస్తారా యాజమాన్యం ప్రకటించింది. ప్రయాణికులను వేరే ఫ్లైట్‌లో ఢిల్లీకి తరలించారు.

ఉత్కంఠ రేకెత్తించిన ఎయిర్ ఇండియా

తిరుచ్చిలో సురక్షిత ల్యాండింగ్

చెన్నై, అక్టోబర్ 11: తమిళనాడులోని తిరుచ్చిలో ఓ ఎయిర్ ఇండియా విమానం ఉత్కంఠకు గురి చేసింది. తిరుచ్చి నుంచి షార్జాకు వెళ్లేందుకు 141 మంది ప్రయాణికులతో శుక్రవారం సాయంత్రం 5.45కు బయలుదేరిన బోయింగ్ 737 విమానంలో కొద్దిసేపటికే హైడ్రాలిక్ వ్యవస్థలో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో విమానాన్ని తిరిగి తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ చేయాలని నిర్ణయించారు. అయితే ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవచ్చునని భావించి ఇంధనం ఖాళీ కోసం విమానాన్ని రెండు గంటలపాటు గాలిలో చక్కర్లు కొట్టించారు. తర్వాత బెల్లీ ల్యాండింగ్ చేయించాలని నిర్ణయించగా ల్యాండింగ్ గేర్ పనిచేయడంతో రాత్రి 8.15 గంటలకు విమానం సురక్షితంగా తిరుచ్చి ఎయిర్‌పోర్ట్‌లోనే ల్యాండ్ అయ్యింది.

సోయా రైతుకు సర్కారు టోపీ!

- కేంద్రం కోటాలో కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిర్ణయం
- ఉత్పత్తి అంచనా 2.60 లక్షల టన్నులు..
- కొనుగోలుకు 56వేల టన్నులే అనుమతి
- మిగిలిన పంటపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మ్యానిఫెస్టోలో ప్రకటించిన బోనస్ కూడా బోగస్సే
- పైగా పంట కొనుగోలుకు క్యాప్ నిబంధనలు
- ప్రభుత్వ నిర్ణయంపై సోయారైతుల ఆగ్రహం

ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వచ్చిన సోయాబీన్

హైదరాబాద్/ఆదిలాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): మార్కెట్లో సోయాబీన్ ధర భారీగా పడిపోయింది. మద్దతు ధర క్వింటాలుకు రూ. 4892 ఉండగా మార్కెట్లో కేవలం రూ. 3500 నుంచి రూ. 4వేల లోపే ధర పలుకుతున్నది. ఎన్నికల సమయంలో పంట మద్దతు ధరకు అదనంగా రూ.450 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బోనస్ సంగతి దేవుడెరుగు కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కూడా వెనకంజ వేస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కేంద్రం కోటాలోనే కొనుగోళ్లు...

సోయాబీన్ ధరలు పడిపోవడంతో పంట కొనుగోలుకు కేంద్రం అంగీకరించింది. కేంద్ర నిబంధనల ప్రకారం మొత్తం ఉత్పత్తిలో 25శాతం అనగా 56,550 టన్నుల సోయాబీన్ కొనుగోలుకు ఆదేశించింది. పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ మొత్తం 37 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం అధికారులు 13 కేంద్రాలు ప్రారంభించి 50 టన్నుల సోయాబీన్ కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 4 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంట సాగు కాగా 2.60 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం 56వేల టన్నులు మాత్రమే కొనుగోలుకు ఆదేశించింది. అంటే మిగిలిన 2.04 లక్షల టన్నుల పంటను ఎవరు కొనుగోలు చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. వాస్తవానికి మిగిలిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి. కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

బోనస్ హామీ... బోగసేనా ?

ఎన్నికలకు ముందు సోయాబీన్ పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. నిరుడు మద్దతు ధర రూ. 3950 ఉండగా కాంగ్రెస్ పార్టీ రూ. 4400(రూ. 450 లేదా 11 శాతం బోనస్) లకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ప్రస్తుతం సోయాబీన్ మద్దతు ధర రూ. 4892గా ఉండగా అదనంగా రూ. 450 బోనస్ కలిపి రూ. 5342కు కొనుగోలు చేయాలి. ఒకవేళ శాతం ప్రకారం లెక్కిస్తే రూ. 5430 ధరకు కొనుగోలు చేయాలి. కానీ ప్రభుత్వం ఏ ధరకూ కొనుగోలు చేయడం లేదు. అంతేగాక అసలే ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులపై ప్రభుత్వం పిడుగు వేసింది. ఎకరాకు 6.52 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ క్యాప్ నిబంధనపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి కోతలు, క్యాప్ పెట్టకుండా మొత్తం పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రూ.22 వేలు నష్టం..

నేను ఆరెకరాల్లో సోయా సాగు చేశా. ఎకరాకు 10 క్వింటాళ్లకు పైగా వచ్చింది. ఆరెకరాల్లో 65 క్వింటాళ్ల పంట తీశా. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు సోయాను అమ్మకానికి తీసుకొచ్చా. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరాకు ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని కొనుగోలు కేంద్రం సిబ్బంది అంటున్నారు. ఈ లెక్కన నేను 40 క్వింటాళ్ల పంటను మాత్రమే విక్రయించే అవకాశం ఉంది. మిగిలిన ఉత్పత్తులను ప్రైవేటు వ్యాపారులకు అమ్మాలి. సర్కారు నిర్ణయంతో రూ.22 వేలు నష్టపోవాల్సి వస్తున్నది.

- రాము, ఖోడద్, తలమడుగు

15 క్వింటాళ్లు మిగులుతుంది

నాలుగెకరాల్లో సోయా వేశా. 40 క్వింటాళ్ల పంటను ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చా. ఇక్కడ ఎకరానికి ఆరున్నర క్వింటాళ్లు మాత్ర మే కొంటామని అంటున్నారు. ఈ లెక్కన ఇంకా 15 క్వింటాళ్లు మిగులుతుంది. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే రూ.14 వేల నష్టం వస్తుంది. మార్కెటింగ్ సిబ్బంది 13 శాతం తేమ ఉన్నా పంటను తీసుకోవడం లేదు.

- తిరుమలేశ్, తంతోలి, ఆదిలాబాద్ రూరల్ మండలం

చిట్యాల వద్ద మంటల్లో దగ్ధమవుతున్న లారీ

బ్రిడ్జిని ఢీకొట్టిన లారీ.. పేలిన డీజిల్ ట్యాంకు

- మంటలు చెలరేగి దగ్ధం
- జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం

చిట్యాల, అక్టోబర్ 11 : సిమెంటు లారీ బ్రిడ్జిని ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం ఉదయం నల్లగొండ జిల్లా చిట్యాలలో 65వ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ వైపు నుంచి సిమెంటు లోడ్ లారీ హైదరాబాద్ వైపు వెళ్తున్నది. ఆ లారీ చిట్యాలలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిని దాటిన తర్వాత ఉన్న బ్రిడ్జిని ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డీజిల్ ట్యాంకు బ్రిడ్జికి తగిలి పేలిపోవటంతో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రోడ్డుపై లారీ దగ్ధం కావడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దాంతో పోలీసులు ట్రాఫిక్‌ను ఒకే వైపు మళ్లించి, దగ్ధమైన లారీని అడ్డు తొలగించారు. ఈ ఘటనపై ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని ఎస్సై తెలిపారు.

వీఎన్ఈఎస్ లైసెన్స్ రద్దు

యాజమాన్యం సందేశాలకు స్పందించొద్దు : మహబూబ్ కాలేజ్

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): వెంకట్ నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ (వీఎన్ఈఎస్) లైసెన్సును రద్దు చేసినట్టు మహబూబ్ కాలేజ్(మల్టీ పర్పస్ హైయర్ సెకండరీ స్కూల్ సొసైటీ) శుక్రవారం ప్రకటనలో వెల్లడించింది. స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్‌వీఐటీ), స్వామి వివేకానంద పీజీ కాలేజ్(ఎస్‌వీపీజీ), బాల్టన్ స్కూల్ వంటి విద్యాసంస్థలు ఇప్పటివరకు వీఎన్ఈఎస్ ఆధ్వర్యంలో నడిచాయని, ప్రస్తుతం తమ నియంత్రణలోకి తీసుకున్నట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చినట్టు పేర్కొన్నది. వీఎన్ఈఎస్ అధ్యక్షుడు డాక్టర్ కేవీకే రావు, ఆయన కుమారుడుకే శ్రీహర్ష శశాంక్, సభ్యుల జోక్యం, బెదిరింపుల కారణంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చినట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది వీఎన్ఈఎస్ సభ్యుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించొద్దని సూచించింది.

పేదలకు ఉచిత విద్య అందించడమే లక్ష్యం

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన సముదాయానికి శంకుస్థాపన

ములుగురూరల్, అక్టోబర్ 11 : రాష్ట్రంలోని పేద విద్యార్థులకు తరతమ భేదం లేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఉచితంగా విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే రాష్ట్రంలోని 119నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె ములుగు నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన సముదాయానికి ములు గు మండలం ఇంచర్ల పరిధిలోని ఎర్రిగట్టమ్మ దేవాల య సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి విడుతలో ఎంపికైన రెసిడెన్షియల్ స్కూల్ భవనాల ఎంపికలో ములుగు నియోజకవర్గాన్ని ఎంపిక చేసి 25ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల కొరత ఉన్నప్పటికీ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన వెంటనే జాతీయ రహదారి పక్కనే స్థలాన్ని ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులంతా వర్గ విభేదాలు లేకుండా చదువుకొని ఉన్నత విద్యావంతులు కావాలని మంత్రి ఆకాంక్షించారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు రచించబడుతుందనే నమ్మకంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలకు దసరా పండుగ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమాలను రూపొందించిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోపు మెడికల్ కాలేజీని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా విభజన హామీలో భాగమైన గిరిజన యూనివర్సిటీని ప్రధాన మంత్రితో కానీ సీఎంతో కానీ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి సీతక్క ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థ వారు సమకూర్చిన దసరా స్పెషల్ రేషన్ కిట్లను 100మంది లబ్ధిదారులకు అధికారులతో కలిసి పంపిణీ చేశారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

రేషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

గోవిందరావుపేట/వెంకటాపూర్ : షెల్ ఇన్ఫోటెక్ సౌజన్యంతో పంపిణీ చేసిన దసరా రేషన్ కిట్లను స ద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. ఆయా మండలకేంద్రాల్లోని రైతు వేదిక భవనంలో శుక్రవారం మంత్రి సొంత నిధులతో కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 100దుప్పట్లను అందించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ త్వరలోనే రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కాగా, గోవిందరావుపేట మండలంలోని రామలింగేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శుక్రవారం శ్రీ మహిసాసుర మర్దినిదేవిగా దర్శనమిచ్చారు. మంత్రి సీతక్క అ మ్మవారిని పలువురు నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.30లక్షలు విరాళం ప్రకటించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్ర మాన్ని మంత్రి ప్రారంభించారు. గోవిందరావుపేటలో కలెక్టర్ టీఎస్ దివాకర, పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎ ల్లారెడ్డి, వెంకటాపూర్‌లో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఎంపీడీవో రాజు, తహసీల్దార్ సదానందం, నాయకులు బండి శ్రీనివాస్, భైరెడ్డి భగవాన్‌రెడ్డి, మిల్కూరి ఐల య్య తదితరులు పాల్గొన్నారు.

సెల్‌షాపులో చోరీ

20 మొబైల్స్ అపహరణ

షాపు వెనుక వైపు గోడకు చేసిన రంధ్రం

ఏటూరునాగారం, అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని ఫయాజ్‌సెల్ వరల్డ్‌లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 20మొబైల్‌ఫోన్లను దొంగిలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి దుకాణం యాజమాని షట్టర్ తాళం వేసుకుని వెళ్లిన తర్వాత షాపు వెనుక వైపు గోడను గునపంతో పగులగొట్టి రంధ్రం చేసి చేతిని దూర్చాడు. గోడకు పక్కనే ఉన్న అందిన మొబైల్ ఫోన్లను ఒక్కొక్కటిగా తీసుకుని ఎత్తుకపోయాడు. సుమారు 20వరకు కొత్త ఫోన్లు, నాలుగు పాత ఫోన్లు ఎత్తుకపోయినట్లు షాపు యాజమాని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటాయన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై తాజుద్దీన్ దుకాణాన్ని సందర్శించి కేసు నమోదు చేశారు.

నిత్యావసర కిట్ల పంపిణీ

ఏటూరునాగారం, అక్టోబర్ 11 : ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లోని 214 మంది వరద బాధితులకు ఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర కిట్లను మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎస్కే ఫౌండేషన్ అధ్యక్షుడు నోబెల్ రాజు, ఫౌండేషన్ ప్రతినిధి రాజశేఖర్ పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

మంగపేట, అ క్టోబర్ 11 : బోరునర్సాపురం గౌరా రం వాగు తీర సమీపంలోని శ్రీకనక దుర్గమ్మ ఆలయం లో శుక్రవారం ఘనంగా శివపార్వతు ల కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు మానుపెల్లి వేణు, పల్లపు హరీశ్, కుంజ సురేశ్, అర్చకుడు శివరామకృష్ణయ్య, కమిటీ బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తెగి పడిన 132 కేవీ తీగ

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మంగపేట అక్టోబర్ 11: 132 కేవీ టవర్ పైనుంచి తీగ తెగి కిందనే ఉన్న 11 కేవీ లైన్‌పై పడిన ఘటన కమలాపురం శివారు సబ్‌స్టేషన్ సమీపంలోని శుక్రవారం జరిగింది. వెంటనే ట్రిప్ అయి కమలాపురంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ట్రిప్ కాకుంటే కమలాపురంలోని దాదాపు అందరి నివాసాల్లో ఉన్న ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువులు కాలిపోయి భారీగా ఆస్తినష్టంతోపాటు ప్రాణనష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులు 40 మంది ప్రత్యేక బృందాన్ని కమలాపురానికి రప్పించి యుద్ధప్రాతిపదికన 132 కేవీ టవర్‌కు మరమ్మతు చేపట్టారు. రాత్రి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదు.

బైక్ చెట్టుకు ఢీకొని ఒకరి మృతి

మరో ఇద్దరికి గాయాలు

భూపతిరావు (ఫైల్)

తాడ్వాయి, అక్టోబర్ 11 : వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతిరావు(35) గత కొన్నేళ్లుగా మండలకేంద్రంలోని ఫెరాయాడో రిసార్ట్‌లో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి విధులు పూర్తి చేసుకుని అదే రిసార్ట్‌లో పనిచేసే అరవింద్, విజేందర్‌రెడ్డి, సందీప్‌తో కలిసి భూపతిరావు తన బైక్‌పై రాత్రి 11:30 గంటల సమయంలో కాటాపురంలో జరిగే బతుకమ్మ వేడుకలను చూసేందుకు వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున తిరిగి తాడ్వాయికి వస్తున్న క్రమంలో రోడ్డుపై అడ్డంగా పడిపోయిన చెట్టును గమనించకుండా వారి బైక్ వేగంగా ఢీకొనడంతో ఎగిరి పడిపోయారు. ఈ ప్రమాదంలో భూపతిరావు అక్కడికక్కడే మృతి చెందాడు. అరవింద్, విజేందర్‌రెడ్డిలకు తీవ్రగాయాలు కాగా సందీప్‌కు స్వల్పగాయాలయ్యాయి. వాహనదారులు గమనించి పోలీసులకు సమాచారం మందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను ములుగు ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరుడు దయాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

రావణవధకు ముమ్మర ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై తాజుద్దీన్

ఏటూరునాగారం, అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని శమీ మైదానంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శమీ పూజ, రావణవధ ఏర్పాట్లను ముమ్మరం చేశారు. 35అడుగులతో ఉండే రావణాసుర ప్రతిమను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో శమీ చెట్టుకు ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఈ ప్రదేశాన్ని సందర్శించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఇర్సవడ్ల వెంకన్న, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, గండపెల్లి నర్సయ్య, వెంకట్రాం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

దిగువకు నీటి విడుదల

కన్నాయిగూడెం, అక్టోబర్ 11 : మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద శుక్రవారం నాలుగు గేట్లను ఎత్తి గోదావరి నీటిని దిగువకు వదులుతున్నారు. ఎగువ నుంచి లక్షా 5 వేల క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ మొత్తం 59 గేట్లు ఉండగా నాలుగు గేట్లను ఎత్తి లక్షా 4 వేల 537 క్యూసెక్కుల నీటిని దిగువకు పంపిస్తున్నారు. బరాజ్ పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు, ప్రస్తుతం 4.18 టీఎంసీలకు చేరుకుంది. బరాజ్ వద్ద నీటిమట్టం 80 మీటర్లు ఉండేలా గేట్లను ఆపరేట్ చేస్తున్నారు. అలాగే దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ఫేస్-3లోని ఒక మోటర్‌తో పంపింగ్ కొనసాగుతుండగా మరో మోటర్ ఆన్ చేశారు. రెండు మోటర్ల ద్వారా రోజుకు 583 క్యూసెక్కుల నీటిని భీంఘన పురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

THE BEST FAMILY ENTERTAINER
నేడే చూడండి
దసరా శుభాకాంక్షలు
మా నాన్న SUPERHERO
సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 6.30PM ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
PVR గచ్చిబౌలి - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టేజ్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR బకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR PRISM మాల్ -గచ్చిబౌలి
INOX బనాక్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్తన్‌చెర్వు మాల్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్క్రైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్
Cinepolis మంత్రిమాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ పివిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ పివిమాస్ - వీడీఎల్
మీరజ్ పివిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహా - మియాపూర్
పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మీ - ఎల్‌బీనగర్
ఏఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి
పీవీఆర్ ఫ్యామిలీ ఎ/సి - కొంపల్లి
ఎంకాట్ - అత్తాపూర్
పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్
టివోలి - సికింద్రాబాద్
భవగంగ - దిల్‌సుఖ్‌నగర్
రాఖిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
లక్ష్మీకళ - మూసాపేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
షా కాంప్లెక్స్ - చింతల్
జీపీఆర్ - కూకట్‌పల్లి
వరంగల్ జిల్లా
వెంకట్రామ - వరంగల్
పివిఆర్ఎస్ పివిమాస్ - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
శాంతి 70 ఎ/సి - మల్కాపేట
మోహన్ ఎ/సి - కేసముద్రం
ఖమ్మం జిల్లా
కెపిఎస్ - ఖమ్మం
పరమేశ్వరి - కొత్తగూడెం
కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
ప్రతిమా ఎ/సి - కరీంనగర్
పివిఎన్ సినీమాక్స్ - నల్గొండ
రుక్మిణి - సంగారెడ్డి
వెంకటేశ్వర - వనపర్తి
శ్రీనివాస - జగిత్యాల
దర్శన్ - కామారెడ్డి
విష్ణురామ్ - కోదాడ
అర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
చంద్ర ఎ/సి - ధర్మపురి
నిజామాబాద్ జిల్లా
దేవి 70 - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ జీవన్‌రెడ్డి - ఆర్మూర్
వెంకటేశ్వర - వనపర్తి
పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
ఎవిడి కాంప్లెక్స్
ఎ/సి - మహబూబ్‌నగర్
ఏషియన్ ఉషాప్రసాద్ - ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర - గద్వాల్
జెమిని - మంచిర్యాల
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
మీరజ్ పినీమాస్ - రాయ్‌చూర్
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పిఎన్ గెలాక్సీ - ఖమ్మం
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
రుక్మిణి - సంగారెడ్డి
వెంకటేశ్వర - గద్వాల్
నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - నల్గొండ
విట్రోప్ ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
అంబికరెడ్డి ఎ/సి - చౌటుప్పల్
ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
యస్ఎంపి జెమిని - మంచిర్యాల
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎంఎం - బైంసా
మెదక్ జిల్లా
రుక్మిణి 70 ఎం - సంగారెడ్డి
శ్రీనివాస - నర్సాపూర్
తిరుమల 70 ఎం - గజ్వేల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP
BLOCK BUSTER HIT..
నేడే చూడండి
దసరా శుభాకాంక్షలు
INDIAN
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విమల్ - బాలానగర్ 8.15AM (64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30